## సంకష్టహర చతుర్థి సందర్భంగా శ్వేతార్కుడికి పుష్పాభిషేకం



7 లో


# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 22 | అక్టోబర్ | 2024 | పేజీలు : 18




## డిసెంబర్ 9లోగా రైతులందరికీ

# రుణమాఫీ

- 21 కోట్ల 56 లక్షలతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణ పనులు
- పొలం బాట కార్యక్రమంలో పొలాలకు రోడ్లు ఏర్పాటు
- విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 21 (మేజర్ న్యూస్): ములుగు నియోజకవర్గంలో రోడ్లు మరమ్మతులు చేయవలసిన రోడ్లకు 21 కోట్ల 56లక్షల రూపాయలతో మంజూరు చేసి పనులను ప్రారంభించడం జరిగిందని, ఈ సంవత్సరం డిసెంబర్ 9 లోగా రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలన్నీ మాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మిగతా 2లో..



## రైతులకు గిట్టుబాట ధర అందించాలన్నదే

# ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**ఎనుమాముల మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే, కలెక్టర్‌లతో కలిసి**

**పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్: రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలిసి ప్రారంభించారు. ఈ మిగతా 2లో..

## పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం



2 లో

- శాంతి భద్రతల పరిరక్షణకై ఎన్నో ప్రాణత్యాగాలు
- విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరులు ఎందరో
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

## ఘనంగా సూర్య సంబరాలు

**పరకాలలో సూర్య దిన పత్రిక 18వ వార్షికోత్సవ వేడుకలు**

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ నర్సింహ,**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్**

4 లో



# డిసెంబర్ 9లోగా రైతులందరికీ రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి..

దివాకర్ టీ.ఎస్ కలసి వెంకటాపూర్ జెడ్పిహెచ్ఎస్ లో కంప్యూటర్ ల్యాబ్, (సిఎస్ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం)10 కంప్యూటర్ల తొ ప్రారంభించారు. అనంతరం గోవిందరావుపేట, ఎస్ఎస్ తాడ్వాయి మండలాల్లో 21 కోట్ల 56లక్షల సిఆర్ఆర్, ఎం.ఆర్ ఆర్ రూపాయలతో 15 రహదారుల ప్రత్యేక మరమత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు నూతన పరిజ్ఞాన విద్యను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదని, ములుగు జిల్లాలో 176 మందికి ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడానికి అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని కులాల విద్యార్థినీ విద్యార్థులు ఒకే చోట విద్యను అభ్యసించడానికి ఇటీవల ఇంచర్ల గ్రామ సమీపంలో 125 కోట్ల రూపాయలతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఇబ్బందులు గురికాకుండా పంట పొలాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.







కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాలలో పాఠశాలల, ఆస్పత్రుల భవనాల నిర్మాణం కోసం అనుమతి ఇవ్వకపోవడంతో నూతనంగా అటవీ ప్రాంతంలో కంటైనర్ పాఠశాలను, ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ములుగు నియోజకవర్గం 75 శాతం అటవీ ప్రాంతంతో కూడి ఉండడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతున్నదని, దీనిపై తాను స్వయంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేశానని తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా విద్య వైద్యం మెరుగుపరచడంతో పాటు రోడ్డు సౌకర్యాలకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రవర్తనను ఆధారంగా చేసుకుని విద్యార్థులు ముందుకు పోతారని ఉపాధ్యాయులు మంచి పరివర్తన కలిగి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. గోవిందరావుపేటలో కల్యాణ లక్ష్మి చెక్కులను 13 మంది లబ్దిదారులకు,తాడ్వాయి రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులను 35 మంది లబ్ధిదారులకుమంత్రి సీతక్క చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో పంచాయితి రాజ్ ఈఈ అజయ్ కుమార్, డిఈఓ పాణిని, మౌరిటెక్ ఐటి కంపని ప్రతినిధులు నందమోహన్, మనోజ్ కుమార్, హెడ్మాస్టర్ రాధిక, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఫరీద బేగం, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పొందిన లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం



వరంగల్ క్రైమ్ అక్టోబర్ 21 సూర్య న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీ యంగా నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా ఏడాదిగా విధినిర్వహణలో మరణించిన 241మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా పోలీస్ కమిషనర్ తో పాటు వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , ప్రావీణ్య, కర్నల్ రవికుమార్ రవి, డిసిపిలు షేక్ సలీమా రవీందర్ తో పాటు అదనపు ఏ.సి.పిలు, ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని అన్నారు. ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నిత్, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకో వల్సిన భాధ్యత మనందరిపై వుందని తెలిపారు. అమరుల కుటుంబాలకు ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.



## రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నదే

# ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి..

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే రెండవ అతి పెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేశంలోనే మొదటగా ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దిగంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ, ఇండస్ట్రియల్ పాలసీని తీసుక రావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు. పత్తి విక్రయించిన మూడు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంటుకు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతుల సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతు రుణమాఫీ చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 27 కొనుగోలు కేంద్రాలను గుర్తించి మొదటి విడతలో 14 కేంద్రాలను వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ప్రారంభించుకుంటున్నామని, మిగిలిన నర్సంపేట నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలను వారంలోగా ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సులోచన, పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, సిసిఐ జనరల్ మేనేజర్ అర్జున్ దుబే,మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, సురేఖ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆక్టోబర్ 21,మేజర్ న్యూస్(సూర్య): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.తొర్రూరు మండలం కంటాయిపాలెం, గ్రామంకు చెందిన కొండ భారతమ్మ, తన భూమి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించవలసిందిగా దరఖాస్తు చేశారు.ఇనుగుర్తి మండల కేంద్రంకు చెందిన, బోయిన శంకరయ్య, తనకు పక్షవాతం వచ్చిందని సదరం సర్టిఫికెట్ ఇప్పించుటకు కోరారు. మహబూబాబాద్ పట్టణం కంకర బోర్డు, ఆహ్మదిబిన్ మహమ్మద్, నూతన పెన్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేశారు. నెల్లికుదురు మండలం, రావిరాల గ్రామం కు చెందిన, దొంగర శ్రీలత, తనకు బోధ



కాలు ఉందని పెన్షన్ మంజూరికి దరఖాస్తు చేసుకున్నారు.ఇస్లావత్ తండాకు చెందిన, కిషన్, రుణమాఫీ పథకంలో తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేశారు.ఇలా రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, తదితర విభాగాలకు చెందిన (114 )దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు, దరఖాస్తులను సంబంధిత విభాగాల అధికారులకు పంపి పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించుటకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ. నరసింహమూర్తి, డిసిఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిప్యూటీ జడ్పీ సీఈవో నర్మద,డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఏఓ విజయనిర్మల,డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, ఈఈ ఆర్అండ్బి భీమ్లానాయక్, డిఇఓ రాజేశ్వర్,డివిఎచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి హార్టికల్చర్ జి.మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### ఎమ్మెల్యే నాగరాజు ని కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటి

వర్ధన్నపేట అక్టోబర్21(మేజర్ న్యూస్ సూర్య); వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ని వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వ కంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు అందరు సమన్వయంతో పని చేస్తూ ముందుకెళ్లాలని అన్నారు.విలువలతో కూడిన జర్నలిజంతో ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అర్హులైన జర్నలిస్టులకు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు.ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు కూడా అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర



మంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్, ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి,ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు తెల్లపెల్లి హరీష్ కత్తి వేణు కుమార్, ఆభర్ల రాజ కొమురయ్య, సమ్మెట రాజు సట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో రసాభాసగా కాంగ్రెస్ వర్గపోరు

### ఇందిరమ్మ కమిటీలతో బహిర్గతమైన నాయకులు

నెల్లికుదురు అక్టోబర్21 మేజర్ న్యూస్(సూర్య) మానుకోట నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో ఏర్పడినవర్గ పోరుచిలికి చిలికి గాలి వానలా బహిర్గతం అయింది.ఎంపీ ఎమ్మెల్యే మధ్య ఉన్నవర్గ పోరు కాస్తమండలంలోని రెడ్ల మధ్య వైరంగానడుస్తూవారి మధ్య ఉంటున్న నాయకులు కార్యకర్తలునలిగిపోతున్నారని కాంగ్రెస్ పార్టీలో గుసగుసలు వినబడుతున్నాయి.ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు పేదింటికల నెరవేర్చేందుకు పనులు మొదలు పెడుతున్నసమయంలోవివరాలు సేకరించే క్రమంలోఇందిరమ్మ కమిటీలు వేయడంతో కమిటీలలో తమ పేరు లేదని కొంతమంది సీనియర్ నాయకులుఎమ్మెల్యేను నిలదీయడంతో వీరి మధ్య తగాదాలుఇందిరమ్మకమిటీలరూపంలోవెలుగులోకి వచ్చాయి.ప్రస్తుతం లోకల్ బాడీ ఎన్నికలలో ఇందిరమ్మ కమిటీలు ఎక్కువ ప్రాతినిధ్యం వహిస్తాయని అనుకోవడంలో అతిషయోక్తిలేదు.అదే కారణంగాఎంపీ బలరాం నాయక్ వర్గ నాయకులుఅని ముద్ర వేసిఇందిరమ్మ కమిటీలలో స్థానందక్కకుండాఎమ్మెల్యే



ఫైల్‌ఫోటో

వర్గంచేస్తున్నదని వినికిడి.ఇదిలా ఉండగా ప్రోటోకాల్ పాటించలేదని కొందరు ,అదేమీ లేదని మరికొందరు వాదించుకున్నారు.ఏది ఏమైనాప్పటికీ ఇప్పటికైనా ఎమ్మెల్యేఇరువర్గాలను ఒకటి చేసిసామరస్యంగా సానుకూలంగా కలుపుకుపోవాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## మంత్రి సీతక్కను కలిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 21 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రం లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర మంత్రి సీతక్కను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ తో పాటు సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క బాదం ప్రవీణ్ తో పాటు సభ్యులను శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని రైతుల అభివృద్ధికి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిరంతరం శ్రమించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంలో మిల్లర్స్ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా అసోసియేషన్ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైస్ మిల్లర్స్ తమ తమ సమస్య లపై మంత్రి సీతక్క తో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదరి రెడ్డి , కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి భద్రయ్య, ఈసీ సభ్యులు ఎల్ లక్ష్మీనారాయణ, బాయిల్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన చల్లా



గీసుగొండ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు సోల్తి నరేందర్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నరేందర్ ను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇటీవల మృతి చెందిన గట్టికొప్పుల రాజశేఖర్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాజశేఖర్ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివి

## జిల్లా ఎస్పీ డా.శబరీష్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 21 (మేజర్ న్యూస్): పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివని జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. ములుగు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సోమవారం ఏర్పాటుచేసిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ విచ్చేసి విధులలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్థూపానికి పూల మాలల ద్వారా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శబరిష్ మా ట్లాడుతూ విధులలో ప్రాణ త్యాగాలు చేసిన అమరుల కుటుంబాలకు సాను భూతి తెలియజేస్తున్నానని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు ఎప్పటికీ మన హృదయంలో నిలిచిపోతారని వారి త్యాగాలు మరువలేనివని మనందరం వారి







కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలబడాలని పోలీస్ శాఖ తరపున వారి సమస్యలు తీర్చడంలో ముందుంటానని తెలియచేసారు. మావో యిస్టు ప్రభావిత ప్రాంతమైన కూడా జిల్లా పోలీసులు ధైర్యంగా పనిచేస్తున్నా రని తమ ఉద్యోగ విధులలో ఎలాంటి ఒత్తిడి వచ్చిన ఎంత కఠినమైన పరిస్థితులు నెలకొన్న ఏ మాత్రం భయభ్రాంతులకు లోను కాకుండా జిల్లా పోలీసులు పనిచేస్తున్నారని వరదల సమయంలో ప్రజలను సంరక్షించడంలో భాగంగా ప్రాణాలకు తెగించి అహర్నిశలు శ్రమించారని శాంతిభద్రతలు కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్నారని, ప్రతిరోజు పోలీసులు చేస్తున్న సేవల వల్లనే సమాజంలో న్యాయం, సురక్ష స్థాపించబడుతున్నదని ఒకే లక్ష్యం కోసం మనందరం కలిసి పని చేయాలని మన పోలీస్ శాఖ సమాజానికి దేశానికి సేవ చేయడం అత్యంత ప్రధానమైనదని దేశ భవిష్యత్తు కోసం మరింతగా కలిసి పని చేయాలని మన దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమ అనంతరం అమరవీరుల కుటుంబాలకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేసి వారి సమస్యల పట్ల చర్చించి వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పి రాములు, డిఎస్పి రవీందర్, సిఐ ఏటూర్ నాగారం శ్రీనివాస్, సిఐ వెంకటాపురం కుమార్ సీఐ షేక్ మస్తాన్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏటూరునాగారం ఎస్ఐ తాజుద్దీన్, మంగపేట ఎస్సు టీవీ సూరి, వాజేడు ఎస్సు హరీష్, ఆర్ఎస్ఐ గోపీచంద్ ఆర్ఎస్ఐ నిర్మల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటుతో జిపి కార్మికుడు మృతి



రాయపర్తి అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య): గుండెపోటుతో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది మృతుని బంధువులు అతని భార్య పూలమ్మ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ లో పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తున్న గాదరి యాకయ్య (గద్దర్) 45 ఎప్పటిలాగానే ఆదివారం కూడా గ్రామపంచాయతీలో తమ యొక్క విధులు ముగించుకుని సాయంత్రం కుటుంబ సభ్యులతో ని కలిసి భోజనం చేసిన అనంతరం పడుకున్నాడు సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా గుండెపోటుకు గురై వాంతులు చేసుకొని కుప్పకూలిపోయి మృతి చెందినట్లు వారు తెలిపారు యాకయ్య గత 25 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తూ అందరితో కలిసి మెలిసి ఉండేవారని ఎవరు ఏ పని చెప్పినా చేసేవాడని గ్రామస్తులు కంటతడి పెట్టారు 25 సంవత్సరాలుగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేస్తూ గుండెపోటుతో చనిపోయిన యాకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారుయాకయ్య కుటుంబాన్ని పరామర్శించిన గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన యాకయ్య కుటుంబాన్ని గ్రామ పెద్దలు పరామర్శించి ఓదార్చారు యాకయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు పరామర్శించిన వారిలో గ్రామ పెద్దలు కుందూరు జయపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య గిరుక సురేష్ కందుకూరి బిక్షపతి ఎండి అన్వర్ రాంపల్లి రాజయ్య మొర్రి రాజేందర్ గుండ్లపల్లి భాస్కర్ కందుకూరి వెంకన్న డాక్టర్ శ్రీను అజిత్ మల్యాల విష్ణు అనిల్ బూడిద శ్రీధర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## వంచనగిరిలో బీజేపీ సభ్యత్వ నమోదు



గీసుగొండ అక్టోబర్ 21మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని వంచనగిరి గ్రామంలో బీజేపీ ఆద్వర్యంలో ఇంటింటికీ తిరుగుతు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గీసుగొండ బీ.జే.వై.ఎం అధ్యక్షుడు అడువాల అఖిల్,మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్,పసునుట్టి అనిల్,బొల్లం అనిల్,జెట్టి రాజేష్,గోకా అనిల్, మోకిడే వంశీ, భాస్కర్ బొల్లం,భరత్ కెశెట్టి బిక్షపతి ,సుమన్,గీసుగొండ మండలం ప్రధానకార్యదర్శి కొంగర రవి కుమార్,అల్లం కేదారి తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాల్ల రమేష్ మాదిగ

చెన్నారావుపేట అక్టోబర్ 21 (సూర్య మేజర్ న్యూస్): 26న జరిగే ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాల్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగలు అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మాదిగలతో చిలపాక యాకన్న మాదిగ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఆవశ్యకతను మందకృష్ణ మాదిగ ఉద్యమ చరిత్రను వివరించారు. ఈ నెల 26 న హన్మకొండలో జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహాసభకు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని పులుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటిని ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులుగా బరుపట్ల వీరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చిలపాక ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా బొమ్మెర రవీందర్ మాదిగ,మేకల ప్రవీణ్ మాదిగ,నమిండ్ల సుమన్ మాదిగ, కార్యదర్శులుగా చిలపాక అజయ్ మాదిగ,చిలపాక స్వామి మాదిగ, వెల్దండ మధుకర్ మాదిగ, సహాయక కార్యదర్శిగా చిలపాక అనిల్ మాదిగ,గౌరవ సలహాదారులుగా చిలపాక యాకయ్య మాదిగ,బొమ్మెర నరేందర్ మాదిగ, భోగి వెంకన్న మాల, నమిండ్ల అనిల్ మాదిగ, గూడెల్లి రాజు మాదిగ, బత్తుల కొమ్మాలు మాదిగ, తాటికల్ల కొమ్మాలు మాదిగ, గూడెళ్ళి గంగయ్య మాదిగ, నమిండ్ల కొమ్మాలు మాదిగ, మేకల సాంబయ్య మాదిగ, మంద రాజు మాదిగ, మేడిపల్లి రాజు మాదిగ, చిలపక రవి మాదిగ, మేకల చిన్నరాజు మాదిగ, మేకల పెద్దరాజు మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# ఘనంగా సూర్య సంబరాలు

### పరకాలలో సూర్య దిన పత్రిక 18వ వార్షికోత్సవ వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ నర్సింహ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్

పరకాల రూరల్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): సూర్య సంబరాలు పరకాలలో ఘనంగా జరుపుకున్నారు. సూర్య కార్యాలయంలో సూర్య జర్నలిస్టులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సూర్య దిన పత్రిక 18వ వార్షికోత్సవ వేడుకలకు పరకాల మున్సిపల్ కమిషనర్ నర్సింహ , పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి సూర్య జర్నలిస్టులకు శుభాకాంక్షలు





తెలిపారు. కార్యక్రమంలో సూర్య బ్యూరో చీఫ్ బి. పురుషోత్తం, పరకాల, శాయంపేట, కమలాపూర్ జర్నలిస్టులు గడ్డం బాలరాజు, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు

## రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 21, మేజర్ న్యూస్: కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కుల వృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వ అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని పేర్కొన్నారు. కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి





కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్ను సిద్ధం చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 10 వేల మంది గీత కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నామని, వరంగల్ జిల్లాలో 55 లక్షల రూపాయల వ్యయంతో 550 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నట్లు తెలిపారు. అందులో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 116 లబ్ధిదారులకు నేడు భద్రత కిట్లను పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 వేల రూపాయలు, ప్రమాదం జరిగితే 15 వేల రూపాయలు పరిహారం, ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకు ముందు గీత కార్మికుడు ప్రయోగాత్మకంగా కాటమయ్య భద్రత కిట్ ధరించి చెట్టు ఎక్కిన తీరును మంత్రి, కలెక్టర్ లు పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పాలత, జిల్లా ఆబ్కారీ అధికారి చంద్రశేఖర్, గౌడ సంఘ నాయకులు నర్సయ్య, శ్రీనివాస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ఆదర్శంగా నిలవాలి

### టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్,

### ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు

### ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను అభినందించిన నిమ్మాని



వర్ధన్నపేట అక్టోబర్21(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ జిల్లాలోనే వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా )ఆదర్శంగా నిలవాలని టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్,ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం హన్మకొండలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావును వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శేఖర్ రావు మిఠాయిలు తినిపించి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ వృత్తి పట్ల నిబద్ధత చాటుకున్నారని, జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.జర్నలిస్టులు ఐక్యంగా పని చేసి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్,ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం,ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్,కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్,ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి,ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు,కత్తి వేణు కుమార్,సమ్మెట రాజు,సట్ల అనిల్,ఆభర్ల రాజ కొమురయ్య,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి



## బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 21 ,మేజర్ న్యూస్: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో గ్రీవెన్స్ అనంతరం వివిధ విభాగాల అధికారులతో కమిషనర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి పై టిపిఎస్ ల వారీగా సమీక్షించారు. టిపిఎస్ లు వారి పరిధి లోగల వార్డ్ ఆఫీసర్ల కు చెందిన రోజువారీ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన లక్ష్యాన్ని చేరుకోవాలని, ప్రతిరోజు ఒక్కో వార్డు ఆఫీసర్ ప్రతి రోజు 20 దరఖాస్తులను మొత్తంగా ఒక టిపిఎస్ రోజు 120 దరఖాస్తుల పరిశీలన లక్ష్యంగా పనిచేయాలని, వారికి కేటాయించిన వార్డు ఆఫీసర్ లతో సమన్వయం చేసుకుంటూ పరిశీలన లో వేగం పెంచాలని సూచించారు. టిపిఎస్ లకు అటెండెన్స్ మానిటరీ సిస్టం అమలు చేయాలని, ఇన్చార్జి సిటీ ప్లానర్ ను కమిషనర్ ఆదేశించారు. భువన్ అప్ ద్వారా సమాచార నమోదుపై ఇప్పటి వరకు పూర్తి చేసిన సమాచారాన్ని రెవెన్యూ ఆఫీసర్ల (ఆర్ ఓ )వారిగా సమాచార నమోదు పై సమీక్షించిన కమిషనర్ ఆర్ఓలు ఆర్ జూఐ ల వారీగా సమీక్షించి భువన్ ఆప్ లో సమాచారం నమోదు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ట్రేడ్ వసూళ్లపై సమీక్ష నిర్వహించిన కమిషనర్ సానిటరీ ఇన్స్పెక్టర్ ల వారీగా వారికి ఉన్న డిమాండ్ చేరుకున్న లక్ష్యాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి దుకాణ దారునికి డిమాండ్ నోటీసు అందించడం తో పాటు ఎస్ఐ లు వారికి కేటాయించిన డివిజన్ లలో



నూతనం గా ఏర్పాటు అయినా దుకాణాలను గుర్తించి డిమాండ్ నోటీసు అందించి వసూళ్లు జరుపేలా నిబద్ధత గా పని చేయాలన్నారు.బల్దియా కు చెందిన చెత్త రవాణా వాహనాలకు మరమ్మతులు పూర్తి చేసి వినియోగం లోకి తేవాలని, పనిచేయని వీధి దీపాలకు వెంటనే మరమత్తులు చేపట్టి రాత్రి వేళల్లో అంధకారం లేకుండా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ,సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి, హెచ్ ఓ రమేష్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇన్చార్జి సి పి రవీంద్ర డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ టి ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .



## ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని సత్వర పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 35 దరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ అర్బన్, అక్టోబర్ 21 ,మేజర్ న్యూస్: ప్రతీ సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తు లను పరిష్కరించడానికి వివిధ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్ లతో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ రకాల వినతులను తీసుకొని సత్వర పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకొని వస్తారని వారి వినతులను వీలైనంత త్వరగా అధికారులు పరిష్కారించాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతీ శాఖ వారీగా అలాగే మండలాల వారీగా జిల్లా అధికారులను, తహసీల్దార్ లను ఎన్ని దరఖాస్తు లు పెండింగ్ ఉన్నాయని అందుకు గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు .ప్రజావాణి కార్యక్రమం అనంతరంఎల్, ఆర్. ఎస్ దరఖాస్తు ల పై తహసీల్దార్ లతో వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, పంచాయతీ సెక్రటరీ లతో కో ఆర్డినేట్ చేసుకొని మొదటి ప్రాధాన్యత పని గా ఎల్, ఆర్. ఎస్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలన్నారు . ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి 40 దరఖాస్తులు వచ్చినట్టు తెలి పారు. కార్యక్రమంలో ఆర్డీఓ లు కొమురయ్య, వెంకన్న, కలెక్టరెట్ ఏవో, వివిధ శాఖల కు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా

# సవరణ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**-యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి**

**- ఓటరు విచారణ,ఓటర్ జాబితా రూపకల్పన పై జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించిన సీఈఓ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్21,మేజర్ న్యూస్(సూర్య): జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి వరంగల్-ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే






అన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు.ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజన్ అధికారులు ఎల్.అలివేలు,నరసింహ రావు, డిఆర్డీఓ. మధుసూదన్ రాజు, డి.డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా, డి.ఈ.ఓ రాజేశ్వర్ రావు, డి.వై.ఎస్.ఓ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్,తహసిల్దార్ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి అక్టోబర్21,మేజర్ న్యూస్, (సూర్య): ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణ వేణి, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి గార్లు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 118 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎక్కువగా రెవెన్యూ శాఖ కి సంబంధించి భూ సంబంధిత సమస్యల పై 62 దరఖాస్తులు రాగా , జిల్లా వ్యవసాయ శాఖ 9, జిల్లా ఉపాది కల్పన శాఖ కు 6 చొప్పున దరఖాస్తులు రాగా మిగతావి వివిధ





శాఖల కు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులకి ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించ లేమనే విషయాన్ని సంబంధిత దరఖాస్తు దారునికి తెలుపాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తాసిల్దార్ నాగేశ్వర్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పుష్పలత, తదితర జిల్లా అధికారులు ,ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల రోడ్ల అభివృద్ధి

# కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### కాటాపూర్,మేడారం,ఏజెన్సీ గ్రామాల్లో శంకుస్థాపనలు

### పంచాయతీరాజ్ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

తాడ్వాయి అక్టోబర్ 20మేజర్ న్యూస్ సూర్య : ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల రోడ్ల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని కాటాపూర్, దామారవాయి, భూపతిపూర్ జగ్గారం, పంబాపూర్, కాటాపూర్ క్రాస్ రోడ్డు, మేడారం,ఊరటం,కాల్వపల్లి లింక్ రోడ్ల మరమ్మత్తు లకు సుమారు 6 కోట్ల పైన నిధులతో ఆయా గ్రామాల్లో కలెక్టర్ టిఎస్ దివాకర తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగు జిల్లాలను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పెండింగ్ సమస్యలైన ఇందిరమ్మ ఇళ్లను పోడుభుములు,రేషన్ కార్డులు అంతర్గత రోడ్లు తదితర పనులు ఆరు నెలలోపు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.అంతే కాకుండా జిల్లాలోని మల్లూరు బొగాత ,మేడారం ,లక్నవరం, రామప్ప పర్యాటక ప్రాంతాల్లో టూరిజం డెవలప్మెంట్ కోసం ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. పర్యాటకులు హైదరాబాద్ నుంచి ప్రదేశాలను ప్రతిరోజు సందర్శించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తాను ప్రజల మనిషిని ప్రజల కోసం నిరంతరం





పనిచేస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్, మహిళా అధ్యక్షురాలు కళ్యాణి, మండల అధ్యక్షులు దేవేందర్, జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ సునీల్ దొర,నాయకుడు పాక సాంబయ్య, రాజేందర్, రవి, వెంకన్న బండారి చంద్రయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సంకష్టహర చతుర్థి సందర్భంగా

# శ్వేతార్కుడికి పుష్పాభిషేకం

కాజీపేట అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట పట్టణం విష్ణుపురి లో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయం దివ్య క్షేత్రంలో ఆశ్వేజ మాస బహుళ చవితి సంకష్టహర చవితి సందర్భంగా దేవాలయంలో మహా పుష్పాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపుగా కొన్ని వందల కిలోల పుష్పాలతో స్వామివారికి లక్ష పుష్పాభిషేకాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మహోత్సవానికి ప్రముఖ దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ అన్నావజల సోమశేఖర శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ అయిన వోలు రాధాకృష్ణ శర్మ, అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో మొదలు పంచామృత పంచవర్ణ సహస్ర ధార ఏకధారా రుద్రాభిషేకాన్ని అర్చకులు మనోజ్ త్రిపాఠి రోహిత్ ఉపాధ్యాయ హరికృష్ణ స్వామి అభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులు పుష్పాలను పట్టుకొని ఉత్సవ మూర్తుల పల్లకితో ఆది గణపతి ప్రదక్షిణ గావించి అనంతరం భక్తులు స్వయంగా స్వామి వారికి పుష్పాలను సమర్పించుకున్నారు. సంకట నాశన స్తోత్రాన్ని పఠించి, వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గంటలక్ష్మి, శీనమ్మ, నేరెళ్ల రాధా, అయిత ఉమాదేవి, కమటాల కవిత, దూసేట్టి అనురాధ, మంజుల, జయమ్మ, వెంకట్, నర్సమ్మ, కమటాల భాస్కరరావు, శనగరపు రాజమోహన్, కమటాల స్వరూప్ చంద్, వెంకట సాయితేజ, పాక పవన్ కుమార్, పాక సాత్విక్, బుర్ర సాయిరాం, మహేష్ రెడ్డి, అమర్నాథ్, గంగుల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుదీర్, పిఆర్వో మణిదీప్, గంటా శ్రీనివాసరావు, పద్మ, వనమాల నాగలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొని అన్నపూర్ణ భవన్లో అన్నదాన కార్యక్రమానికి సేవలందించారు.

## యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు

# దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

జనగామ అర్బన్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్: జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించా లని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడారు వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని తెలిపారు. ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులు రాగా పట్టభద్రుల 7 వేల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని చెప్పారు. వరంగల్-ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లను ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు.ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని సూచించారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పని సరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి



సారించాలని తెలిపారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. వీసీ అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 కి సంబందించిన పోస్టర్ ని కలెక్టర్ ఆవిష్కరించారు. వీసీ లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, ఆర్డీఓ కొమురయ్య, డిఆర్డిఏ పీడీ వసంత తదితరులు పాల్గొన్నారు.






# రక్తదానం ప్రాణదానంతో సమానం

### రక్తదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

### అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రక్తదానం చేసిన ఎస్పీ

### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: రక్తదానం మరొకరికి ప్రాణ దానంతో సమానమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీసు ఫ్లాగ్ డే) పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సహాకారంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా కలెక్టర్, ఎస్పి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే రక్తదానం చేశారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం



చేయాలన్నారు. అలాగే ప్రజలకు అన్ని వేళలా తోడుగా ఉంటూ పోలీసులు తమ ఉద్యోగాలు చేస్తున్నారని, పోలీసు వృత్తి అనేక వత్తిళ్లతో కూడుకున్నదని, పోలీసులు తమ వృత్తి ధర్మం కోసం తమ కుటుంబాలను సైతం లెక్కచేయ కుండా పనిచేస్తున్నారని కొనియాడారు. కొందరు పోలీసులు తమ కర్తవ్య నిర్వహణలో తమ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూఅమరవీరుల త్యాగానికి గుర్తుగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న ఓ ప్రాణాన్ని కాపాడవచ్చని తెలిపారు. ప్రతి వ్యక్తి రక్తదానం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ఎస్పి కిరణ్ ఖరే సర్టిఫికెట్లను అందజే శారు. ఈ రక్తదాన శిబిరంలో 150 మంది యువత, పోలీసులు, వివిధ వర్గాల ప్రజలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి బోనాల కిషన్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణకు

# స్వీప్ కార్యక్రమాల నిర్వహణ

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు

### దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

### ఎమ్మెల్సీ స్థానాల ఓటరు విచారణ , ఓటర్ జాబితా

### రూపకల్పన పై జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం

### ద్వారా శిక్షణ అందించిన సీఈఓ

హనుమకొండ, అక్టోబర్ 21, మేజర్ న్యూస్: జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని




అన్నారు. ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులు రాగా పట్టభద్రుల 7 వేల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని ,వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని పేర్కొన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా కలెక్టరేట్‌లో

# ప్రజావాణి కార్యక్రమం



హనుమకొండ, అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమం కలెక్టర్ పి ప్రావీణ్య అధ్యక్షతన జరిగింది.సోమవారం జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని 106 ధరకాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు . అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఏ వెంకటరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ , హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీపీ



వరంగల్ క్రైమ్ అక్టోబర్ 21 సూర్య న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారం భించారు. హనుమకొండ, కాజీపేట్, కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన పాల్గోని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్తీ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ రెడ్డి, సతీష్, యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ ఆశతో పాటు ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక సేవలు

## రోగులకు అందుబాటులో స్పెషలిస్ట్ డాక్టర్లు

## వారానికి మూడు రోజుల సేవలు




ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 21 (మేజర్ న్యూస్): తెలంగాణ సంక్షేమ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వారానికి మూడు రోజులు ప్రత్యేక వైద్యులు రోగులకు సేవలను అందించనున్నారు. తెలంగాణ ప్రభుత్వ కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వివిధ స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలను ప్రజలకు అందించుటకు చేస్తున్న ప్రయత్నంలోని భాగంగా సోమవారం ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. అప్పయ్య ఆధ్వర్యంలో క్లినికల్ హెచ్వోడీస్ (జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, పీడియాట్రిక్ ,ఆర్థోపెడిక్ ,ఈఎన్ టి) మున్నగువారితో కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారంలో మూడు రోజులు సోమ, మంగళ, గురు వారాలలో అందుబాటులో ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు ఇవ్వడం కొరకు ప్రణాళిక తయారు చేయడం జరిగింది. తదుపరి ప్రభుత్వ ఆదేశాలు అందిన తర్వాత పూర్తి కార్యాచరణను అమలు చేయడం జరుగుతుందని ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు వల్ల లాభాలను వివరిస్తూ, మంచి శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందుతదని, సరైన పెరుగుదల ఉంటుందని, పిల్లలు చురుకుతనం, మంచి జ్ఞాపకశక్తి ,చదువు వయసుకు తగ్గ ప్రతిభను చూపుతారని వివరించారు. అలాగే అయోడిన్ లోపం వల్ల గర్భస్రావం, మృత శిశువు జననం, గొంతు వాపు, అతి తక్కువ బరువుతో పుట్టే శిశువులు, మరుగుజ్జుతనం, బుద్ధి మాంద్యం మొదలగునవి పిల్లలలో గమనిస్తామని వివరించారు. ఈ అయోడిన్ ఉప్పు రుగ్మతల వల్ల కలిగే లాభనష్టాలను ప్రజలలో అవగాహన కార్యక్రమాల ద్వారా అయోడిన్ ఉప్పును ఉపయోగించేటట్లు చేయవచ్చునని డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్ ,జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ బిక్షపతి రావు, చంద్రశేఖర్, ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రకాష్, పీడియాట్రిషన్ డాక్టర్ సుధాకర్ ,జనరల్ సర్జన్ డాక్టర్ వినయ్ బాబు, గైనిక్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషారాణి, జిల్లా అసంక్రమిక వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు



# ఇంకా ఎన్ని రోజులో ఈ అవస్థ




## తక్షణమే వాగు పై బ్రిడ్జి నిర్మించాలి

## వర్షానికి కొట్టుకుపోయిన పాలేరు వాగు బ్రిడ్జి

## గ్రామాలకు రాకపోకలు బంద్

మరిపెడ,అక్టోబర్ 20,మేజర్ న్యూస్(సూర్య):ఇంకా ఎన్నాళ్ళు,ఎన్ని రోజులు ఈ అవస్థ.....ఈ ప్రభుత్వంతోనైనా మాగోస తీరేనా అని తానంచెర్ల గ్రామ వాస్తవులు వాపోతున్నారు. మరిపెడ మండలం తానంచెర్ల రెవిన్యూ పరిధి గంగాభవాని ఆలయం సమీపంలోని పాలేరు వాగు పై నిర్మించిన లోలెవెల్ బ్రిడ్జి గత నెలలో కురిసిన భారీ వర్షాలతో కోతకు గురై కొట్టుకుపోయింది దాంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.వాగు అవతల ఒడ్డున ఉన్న వాల్యా తండ,కొట్యా తండ,అజ్మీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 12 తండాల గిరిజన ప్రజలు ఈ వాగుపై రాకపోకలు కొనసాగిస్తున్నారు.గత నెలలో కురిసిన భారీ వర్షాలు తాకిడికి పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో లోలెవెల్ బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయి రాళ్లు మాత్రమే మిగిలినాయి.కనీసం కాలినడకన నడిచే వీలు లేకుండా బ్రిడ్జి మొత్తం కొట్టుకపోవడంతో సుమారు రెండు నెలలు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.కనీసం ద్విచక్ర వాహనం వెళ్లే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.పలు గ్రామాలలో ప్రజలు చుట్టూ తిరిగి సూర్యాపేట జిల్లా బికుమల్ల గ్రామ శివారు 365 జాతీయ రహదారిపై నిర్మించిన బ్రిడ్జిని పైనుంచి రాకపోకలు కొనసాగిస్తున్నారు.గత ప్రభుత్వ బీఆర్ఎస్ హయాంలో వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి డోర్నకల్ నియోజకవర్గ డీఎస్ రెడ్యానాయక్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు.దానితో పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ 1.20 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి.ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో బ్రిడ్జి టెండర్ రద్దువైంది.తక్షణమే లోలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టి రాకపోకలకు అంతర్యం లేకుండా చూడాలని ప్రభుత్వానికి చుట్టుపక్కల గ్రామవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## నులిపురుగుల వడలు తెగులు

## సమస్యలకు వ్యవసాయ అధికారుల సూచన

భూపాలపల్లి రూరల్ (రేగొండ) అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: గోరి కొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లిలో మిరప పంటను సందర్శించి నులిపురుగుల వడలు తెగులు సమస్యలకు వ్యవసాయ అధికారులు పలు సూచనలు చేశారు. సోమవారం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో చిరిపోతుల సాంబయ్య మిరప క్షేత్రాన్ని మండల వ్యవసాయశాఖ అధికారి వాసుదేవ రెడ్డి, సారయ్య ఉద్యానశాఖ అధికారి, సునీల్ కుమార్ లు సందర్శించారు. ఈ సందర్శనలో మిరప పంటలో నులిపురుగుల బెడద, వడలు తెగులు సమస్యలను గుర్తించడం జరిగిందని అధికారులు తెలిపారు ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల ఈ తెగులు నులిపురుగుల బెడద, మిరప మొక్కలను వడలి పోయేలాగ మార్చి, తద్వారా ఎండి పోయేట్లుగా చేస్తుందని గుర్తించడం జరిగిందని. నివారణకు ఐదు కిలోల ప్యూరడాన్ 3జిగుళికలను, 10 కిలోల సన్నటి ఇసుకలో కలిపి మొక్క మొదల్లో చల్లడంతో పాటు, మూడు కిలోల తైసిలోమైసిస్ అనే బయో ఏజెంట్ ని, 100 కిలోల వేప పిండిలో గాని లేదా పశువుల ఎరువులో గాని కలిపి మొక్క మొదల్లో చల్లాలని సుడోమోనాస్ జీవ శిలీంద్రాన్ని 100 కిలోల పశువుల ఎరువులో కలిపి తోటలో చల్లుకోవడం వల్ల వీటి బెడదను కొంతవరకు నివారించవచ్చని సూచించారు.ఈ సమస్యను గుర్తించిన వెంటనే నీటి తడులను నిలిపివేయాలని ఈ సందర్భంగా రైతులకు తెలిపారు.

# ఐదవ బెటాలియన్ లో పోలీస్ అమరవీరులకు ఘన నివాళి







గోవిందరావుపేట, అక్టోబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య) : తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లోని పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ టి.అలెక్స్ అమరవీరుల స్తూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంద రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు మనదేశంలో విధినిర్వహణలో మరణించిన 214 మంది పోలీస్ అమరవీరుల పేర్లను కమాండెంట్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసి అమరులైన పోలీస్ త్యాగాలు చిరస్మరణీయమని, విధి నిర్వహణలో ప్రజలను రక్షించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసుల త్యాగాలు నేటి పోలీసులకు స్ఫూర్తిదాయకం అన్నారు. అలాగే పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు- అనిల్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్లు -కార్తీక్, సాల్మన్ రాజ్, శ్రీనివాసులు, అన్నయ్య, రాంప్రసాద్, బెటాలియన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కుమ్రం భీమ్ విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేద్దాం

### వట్టం ఉపేందర్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు



ఏటూరు నాగారం. అక్టోబర్ 21. మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం ఐటిడిఏ కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వట్టం ఉపేందర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... ఏటుర్ నాగారం మండల కేంద్రం ఆకులవారి గణపురం వై జంక్షన్ లో కుమ్రం భీమ్ 24/అక్టోబర్/2024 రోజున ఆవిష్కరణ చేయడం జరుగుతుంది. ఈ యొక్క ఆవిష్కరణ సభకు డాక్టర్ ధనసరి సీతక్క, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు, విక్రమ్ మాండవి బీజాపూర్ ఎమ్మెల్యే, చత్తిస్ ఘడ్ ఛత్తిష్ ఘడ్, రేగం మత్స్యలింగం అరకు ఎమ్మెల్యే ఆంధ్రప్రదేశ్ ముఖ్య అతిథులుగా పాలు అంటారని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఆదివాసి ప్రజానికం, ఉద్యోగ, విద్యార్థి, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో పొదెం కృష్ణ ప్రసాద్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,కోటె రవి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పోడెం రత్నం తుడుందెబ్బ జాతీయ కో- కన్వీనర్, పోడెం బాబు తుడుందెబ్బ కో- కన్వీనర్,చింత కృష్ణ రాష్ట్రప్రచార కార్యదర్శి, వట్టం జనార్ధన్ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు,చందా మహేష్ తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆలం రాంబాబు తుడుందెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



చిట్యాల, అక్టోబర్ 21 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన ముత్యాల నర్సయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు హోంగార్డు మొగిలి, ఆర్టీసీ కండక్టర్ సాంబయ్య లను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, నాయకులు పిట్ట సురేష్, భైరం భద్రయ్య, పాంద్రాల వీరాస్వామి, చిలుముల రమణాచారి, పెరుమండ్ల రవీందర్, కట్కూరి రాజేందర్, పిట్టల రాజమౌళి, కోడెల నంది, ముసాపురి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలు



### మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

ఏటూరు నాగారం అక్టోబర్ 21 మేజర్ న్యూస్. సూర్య: ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణం యందు సోమవారం రోజున గోవింద్ నాయక్ మాట్లాడుతూ గత సంవత్సరం ఫిబ్రవరి-2023 లో జరిగిన సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవ వేడుకలకు సంబంధించిన నిధులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 18,04000 రూ. ఇటీవల విడుదల కాబడినాయి.కనుక ఈ నిధులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ప్రస్తుత 6 గురు కలెక్టర్ లకు (ములుగు,భూపాలపల్లి, మహబూబాబాద్ ,జనగాం,వరంగల్ మరియు హన్మకొండ) వారి ఖాతాలలో జమ కావడం జరిగింది .కనుక లంబాడా సహోదరులు జయంతి ఉత్సవాల కొరకు నిధులు ఖర్చుపెట్టిన వారు ఇట్టి డబ్బులను రేపు తమ తమ కలెక్టర్ కార్యాలయంలో గౌరవ జిల్లా కలెక్టర్లను కలిసి ఈ నిధుల యొక్క ఉపస్థితిని తీసుకోగలరని ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మరియు లంబాడ ఐక్యవేదిక అధ్యక్షులు ములుగు జిల్లా అధ్యక్షులు భూక్య సోమ నాయక్ గార్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడ సోదరులు పోరిక సునీల్ కుమార్,అజ్మీర దేవ్ సింగ్,కుమార్ పాడ్య,రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

కాటారం, అక్టోబర్ 21, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రు.25 కోట్లు మంజూరు చేయగా అందులో భాగంగా కాటారం మండలానికి రు.10 కోట్ల 95 లక్షల నిధులు మంజూరు చేసిన సందర్భంగా సోమవారం కాటారం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న శ్రీను బాబు కి మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గం అభివృద్ధి బాటలు నడుస్తుందని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టి దేవేందర్ రెడ్డి, రఘురాం నాయక్, మహేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, మహేష్ గౌడ్, శకుంతల, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజా సమస్యలు పరిష్కారమే మా బాధ్యత

### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

వాజేడు అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మండల వ్యాప్తంగా పర్యటించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి గ్రామాన్ని సందర్శించినట్లు తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తీసుకుంటానంటూ మండల ప్రజలకు భరోసా ఇచ్చారు . ప్రజా సమస్యల కోసమే ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను కట్టెందుకు తమ గొంతును అసెంబ్లీలో ప్రస్తావిస్తానంటూ ఈ ప్రాంతాన్ని పచ్చని పైరులతో అలహాదంగా కనిపించే విధంగా చూస్తానన్నారు. అంతే కాకుండా పేద ప్రజలకు పింఛన్లు మరియు ఇందిరమ్మ గృహాలను అందించడంలో ప్రభుత్వం వెనకాడ బోదని అంతేకాకుండా పెద్ద మొత్తంలో ఇందిరమ్మ గృహాలను తీసుకునేందుకు ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. మండలంలోని ప్రతి పంచాయతీలో సిసి రోడ్లు మంజూరయ్యాయని దీపావళి పండుగ తర్వాత వాటిని ప్రారంభిస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రసాద్ బాబు వాజేడు మండల అధ్యక్షులు బుల్లె డినార్ధన్ రావు కాంగ్రెస్ జిల్లా నాయకులు కాకర్లపూడి విక్రాంత్ బాబు మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసు బాబు మరియు తాసిల్దార్ ఎం పి ఓ మరియు విద్యుత్ శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు







## చిదినేపల్లి ప్రభుత్వ పాఠశాల కూల్చివేత సమస్య పరిష్కరించాలి

### అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్



కాటారం ,అక్టోబర్21, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం చిదినేపల్లి గ్రామంలోనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అక్రమంగా కూల్చివేశారని . పాఠశాల కూల్చివేత విషయంపై సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేసినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలను అక్రమంగా కూల్చివేసిన ఉపాధ్యాయులకు, కాంట్రాక్టర్ పై వెంటనే చట్టరీత చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



చిట్యాల, అక్టోబర్ 21 మేజర్ న్యూస్: మండల కేంద్రం రాంనగర్ కాలనీ కి చెందిన ముత్యాల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా సోమ వారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నర్సయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మృతుని కుమారులు హోంగార్డు మొగిలి, కండక్టర్ సాంబయ్యలను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట దొడ్డి కిష్టయ్య, అల్లకొండ కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బొట్ల రవి, పర్లపల్లి కుమార్, మట్టికె రవీందర్, నేరెళ్ల సమ్మయ్య, గోల్కొండ నాగరాజు, ఆరేపల్లి నరసింహరాములు, దూడపాక సురేష్, గుర్రపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

### ఏకాగ్రతతో చదివి భయం లేకుండా పరీక్షలు రాయాలి

### డిసి ఈబి సెక్రటరీ. ఒంటెరు చంద్రశేఖర్

గణపురం అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండాఏకాగ్రతతో చదివి భయం లేకుండా పరీక్షలు రాయాలని డిసి ఈబి సెక్రటరీ. ఒంటెరు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్ ఏ 1పరీక్షల సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్ ను చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో స్వయంకృషితో ఎదగాలని పరీక్షలంటే భయం విడనాడి విజ్ఞానాన్ని పెంచుకొని ఉత్తీర్ణత శాతం పెంచుకునే విధంగా విద్యార్థులు ప్రణాళిక ను ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన అన్నారు. ఎస్ ఏ-ఐ పరీక్షలను జిల్లాలో ప్రధానోపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎలాంటి ఆటంకాలు అవకతవకలు జరగకుండా చూసుకోవాలని అన్నారు నవంబర్ 2న ప్రశ్న పత్రాలను



మూల్యాంకనం చేయాలని నవంబర్ ఐదు న విద్యార్థుల మార్కులను ఆన్ లైన్ ద్వారా అప్ లోడ్ చేయాలని నవంబర్ 16న తల్లిదండ్రుల టీచర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా వారి ప్రతిభను గుర్తించి ప్రోగ్రెస్ కారడ్స్ అందజేయాలని వారు ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి ఊరుగొండ ఉప్పలయ్య డిసిఇబి అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్యలు ఉన్నారు.

# ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయండి

### ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ చంద్రమౌళి

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది . జిల్లా కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దోర్నాల రాజేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి అతిథిగా ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని, అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని , రెండు నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని అన్నారు .మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ మహాజన నేత మంద కృష్ణ మాదిగ తెలంగాణలో ఉన్న ఉమ్మడి జిల్లాల్లో పర్యటనలో భాగంగా ఈ నెల 26 న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహసభను జిల్లా లోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి , నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి మడిపెల్లి సుమన్ మాదిగ అంబాల అనిల్ మాదిగ మండల సీనియర్ నాయకులు నేర్పటి అశోక్ మాదిగ మోరే రవి మాదిగ మంద కిరణ్ మాదిగ మంచినీళ్ల వైకుంఠం బొడికల శ్రీకాంత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతుల పేర డ్రామాలకు తెరలేపిన బిఆర్ఎస్

### రైతులను నిలువునా ముంచిందే బిఆర్ఎస్
### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారయణ



వర్ధన్నపేట.అక్టోబర్21(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 10 ఏండ్ల పాలనలో రైతులను నిలువునా ముంచిన బిఆర్ఎస్ ప్రభుత్వంకు రైతులు కర్రు కాల్చి వాత పేట్టిన బుద్ది రావడం లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం విమర్శించారు.ఆదివారం బిఆఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పేర చేసిన నిరసన కార్యక్రమాలపై సత్యనారాయణ మండిపడ్డారు.ఈ సంధర్బంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో మిగులు బడ్జెట్తో 10 ఏళ్ల బిఆర్ఎస్కు అధికారం ఇస్తే రైతుల కడుపు కోట్టి లక్షల కోట్లు అక్రమ సోమ్మ పోగేసుకున్న నేతలే ఇప్పుడు అధికారం పోయే సరికి నడిరోడ్డున పడి రైతుల పేరు చేప్పుకుని ప్రజా ప్రభుత్వం అక్కసు వెళ్లగక్కే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. మిగులు రాష్ట్రంలో 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రంను దశాబ్దాల వెనక్కి నెట్టిన బిఆర్ఎస్ రైతులకు దేశ చరిత్రలో కనివిని ఏరుగని రీతిలో రోజుల వ్యవధిలోనే రాష్ట్రవాప్తంగా ఉన్న రైతాంగానికి 2 లక్షల వరకు రైతు ఋణమాఫి చేసిన విషయాన్ని జీర్ణించుకోలేకే విషం కక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రైతుబంధు ఒకటి చేసీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన సీబ్సిడీలు లేకుండా చేశారన్నారు. అంతే కాకుండా రైతులను కరువు కాటకాల నుండి ఆదుకునే పంటల భీమా,విత్తనాలు పంపిణీ ఆపేసి ఎరువుల ధరలు ఆకాశానికి పెంచేసి రైతుల నడ్డి విరిచిన నీచ చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. ధరణి పేరుతో రాష్ట్రంలో లక్షలాది చిన్న సన్నకారు..ఎస్సీ,ఎస్టీ,బీసీ రైతుల భూముల రికార్డులను మాయం చేసి లక్షల కుటుంబాలను రోడ్డున పడేసింది బిఆర్ఎస్ కాదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిజమైన సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్తోనే సాధ్యమని నమ్మి అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్కు అధికారం కట్టబెట్టారని అన్నారు. రైతుల,మహిళలు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యృకమాలను అనతికాలంలోనే సాధించి చూపిస్తున్న కాంగ్రేస్ను ప్రజలు ఆశిర్వదిస్తూనే ఉన్నారని అన్నారు.

మండల యూత్ కాంగ్రేస్ నాయకులు కుల్ల యాకాంతం మాట్లాడుతూ:-

బడుగు బలహీన వర్గాల ప్రజలను అక్కు చేర్చుకుని వారికి భూములు పంచి పెట్టి రైతులను చేసిందే కాంగ్రేస్ పార్టీ అనే విషయాన్ని బిఆర్ఎస్ మరిచిపోయిందని అన్నారు. సామాన్య ప్రజలకు ఎప్పుడు తోడు నీడగా ఉండి జీవితాల్లో వెలుగు నింపాలనే లక్ష్యంతో పని చేసే ఏకైక పార్టీ దేశంలో ఒక్క కాంగ్రేస్ మాత్రమేననిమ అన్నారు. రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతిపక్షాల నోర్లు మూతపడేలా ఋణమాఫీ చేసి కాంగ్రేస్ను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు. అన్ని విధాలుగా రాష్ట్రంను కొల్లగొట్టిన కల్వకుంట్ల కుటుంబం చేసిన వినాశనాన్ని ఓ చేత్తో సరి చేస్తూనే మరో వైపు అభివృద్ధి, నిరుద్యోగుల సంక్షేమాన్ని సాధిస్తున్న సిసలైన ప్రజాసేవకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి , కాంగ్రేస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రైతుబంధు హామీ ఏడాదికి రూ.15 వేల రూపాయలను త్వరలోనే రైతుల ఖాతాల్లో వేసేలా ముందుకు వెళుతుందని యాకాంతం అకాంక్షిచారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన ఈ రాష్ట్రంలో మళ్లి అధికారంలోకి రావడం కలే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ పాల్గోన్నారు

# రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

### మాజీ ఎంపీపీ సమ్మయ్య
### పోలీస్ అమరవీరుల సంస్మరణ
### దినోత్సవం సందర్భంగా రక్తదానం

కాటారం, అక్టోబర్ 21, మేజర్ సూర్య న్యూస్: రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడాలని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు.పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రం లో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేయడం తోపాటు వారి కాలనీవాసులతో రక్తదానం చేపించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ దేశ, రాష్ట్ర శాంతిభద్రతల విషయం లో పోలీసులదీ కీలక పాత్ర అని





ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తమ విధులను నిర్వహిస్తారని తెలిపారు. నూతనం బాధ్యతలు చేపట్టిన పోలీసులు అమరులు అయినా పోలీసులను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.రక్త దానం అనేది ప్రాణ దానం లాంటిది అని అన్నారు . పేషంట్లకు అత్యవసర సమయం లో రక్తం అవసరం ఉంటే ఎట్టి పరిస్థితులలో అయినా రక్త దానం చేసి ప్రాణాన్ని నిలబెట్టవచ్చు అని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్బంగా రక్త దానము చేసిన వారిలో కాటారం మాజీ ఎంపీపీ పంతకని సమ్మయ్య, ఆత్మకూరి కుమార్ యదవ్, కుమ్మరి అశోక్, భూపెల్లి రాజు, కొండగొర్ల రాంనారాయణ,, మరుపాక రాజేంద్ర ప్రసాద్, గూడెపు సురేందర్, పంతకాని వినయ్ తదితరులు పాల్గోన్నారు. రక్త దానం చేసిన సభ్యులను కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి , సీఐ నాగార్జున రావు, ఎస్ఐ అభినవ్ ప్రత్యేకంగా అభినందించారు.

# రక్తదానం చేసిన యువకులను అభినందించిన సిఐ

చిట్యాల, అక్టోబర్ 21 మేజర్ న్యూస్: పోలీస్ అమరవీరుల సంవత్సరం వారోత్సవాలు భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన రక్తదాన శిబిరంలో మండలానికి చెందిన యువకులు పాల్గొని రక్త దానం చేశారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన 14 మంది యువకులు జిల్లా కేంద్రంలోని పోలీస్ హేడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పాల్గొని వ్యక్తులను దగ్గు మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ అభినందించారు.



# ప్రభుత్వ దావకానాను తనిఖీచేసిన ఎమ్మెల్యే

వాజేడు అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ను ఆ పేషెంట్లకు ఏ విధంగా వైద్యం అందిస్తున్నారని అడిగారు. కావలసిన మందులు ఉన్నాయని, లేని పక్షంలో వెంటనే తెప్పించుకోవాలని సూచించారు .ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగనియ్యవద్దని ప్రజా ప్రభుత్వంలో అలాంటి సమస్యలకు తావు ఉండదని హెచ్చరించారు



# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### -సి ఏ పిరని యాకయ్య



రాయపర్తి, అక్టోబర్ 21( మేజర్ న్యూస్ సూర్య): మహిళలు ఆర్థికంగా బలోపేతం అయినప్పుడే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని సీఏ యాకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి లో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులుకు వివిధ పథకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం మహిళాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు ఎదురుకుంటున్న సమస్యలపై అవగాహన కల్పించి మాట్లాడుతూ మహిళలను ఎవరైనా వేధించిన,లైంగిక దాడులు చేసిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.మహిళలకు మహిళా చట్టాల గురించి వివరించారు.మహిళలపై దాడులను అరికట్టేందుకు సఖి కేంద్రం అండగా ఉంటుందని అన్నారు.మహిళలకు ఏమైనా సమస్యలు ఉంటే 181 హెల్ప్ లైన్ నెంబర్ కు తెలియజేయాలని అన్నారు. మహిళల కోసం సఖి కేంద్రం 24 గంటలు పని చేస్తుందని అన్నారు.భేటీ బచావో,భేటీ పడావో పథకొ, లింగ సమానత్వం గురించి వివరించారు. చైల్ మ్యారేజ్ యాక్ట్ 1098, 100,1456 హెల్ప్ లైన్ గురుంచి తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు స్రవంతి, సారమ్మ,అశ్విని, ఐలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## గిరిపుత్రునికి డాక్టరేటు





కురవి అక్టోబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య) కురవి మండలం రాజోలు శివారు పొలంపల్లి తండా వాసి బాదావత్ రాజు నాయక్ కు ఉస్మానియా యూనివార్సిటీ నుండి డాక్టరెట్ అందుకున్నారు. ప్రొపెసర్ వెంకటరమణ పర్యవేక్షణలో సోషియో, ఎకనమిక్ అండ్ పొలిటికల్ ఎం పవర్ మెంట్ ఆఫ్ ట్రైబల్ ఉమేన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరెట్ అందుకున్నారు. భాదవత్ రాజు నాయక్ పొలంపల్లి తండాకు చెందిన బాదావత్ దేశ్య -సాల్కి దంపతుల కుమారుడైన రాజు నాయక్ ప్రాధమిక విద్య రాజోలు గ్రామంలో పూర్తి చేసి ఇంటర్మీడియట్ మహబూబాబాద్ విజ్ఞాన భారతి కాలేజీలో పూర్తి చేసారు.
 డిగ్రీ మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పూర్తి చేసారు.పిజి, బి ఇడి, పి హెచ్ డి ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేసారు. ప్రస్తుతం రైల్వేలో ఆఫీస్ సూపరిండింట్ గా విధులు నిర్వహిస్తున్నారు.

కాగా మారుమూల గిరిజన తండాలో నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించిన రాజు నాయక్ ను మండల ప్రజలు అభినందించారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలను అమలు చేయాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



తొర్రూరు అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య )రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు 6 గ్యారంటలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జన్నపురెడ్డి సోమిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ పది సంవత్సరాలు నియంతల వ్యవహరించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చడానికి కాంగ్రెస్ ను గెలిపించడానికి సిపిఎం పార్టీ ఎంతో కృషి చేసిందని అలా అని హామీలను అమలు చేయకపోతే సహించే ప్రసక్తి లేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. లేనియెడల రానున్న రోజుల్లో ప్రజలను ప్రజాస్వామిక వాదులను కలుపుకొని పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, తొర్రూరు మండల కమిటీ సభ్యులు గుద్దేటి సాయిమల్లు, మర్క సాంబయ్య, జమ్ముల శ్రీనివాస్, డొనక దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట పట్టణంలో మొట్టమొదటిసారిగా ఆజాద్ హింద్ ఫౌజ్ జెండా ఆవిష్కరణ

**-75 సంవత్సరాల చరిత్ర గల**

**నేతాజీ విగ్రహం ఉండడం మన అదృష్టం**

**విగ్రహం చుట్టుపక్కల చెత్తాచెదారం ఉండడం**

**పూలదండ వేయడానికి కనీసం**

**మెట్లు లేకపోవడం మన దౌర్భాగ్యం**



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా నేతాజీ సేవాసమితి మానుకోట ఆధ్వర్యంలో సోమవారం 81 వ రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అతిధిగా ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మాలోత్ రవీందర్ చౌకిదార్ ఆర్ విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 స్వాతంత్రం రాకముందే సింగపూర్ లోహొ1943లో నేతాజీ గారు భారత స్వాతంత్ర సమితిని స్థాపించి భారతదేశానికి స్వాతంత్రాన్ని ప్రకటించారని మరియు మొట్టమొదటి ప్రధానమంత్రి రక్షణ మంత్రి, విదేశాంగ మంత్రి మన నేతాజీని తెలియజేశారు. నేతాజీ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజ్ మాట్లాడుతూ మన మానుకోట పట్టణంలో మొట్టమొదటిసారిగా ఆజాద్ హింద్ ఫౌజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, నేతాజీ సేవాసమితి ఆధ్వర్యంలో 24 వ కార్యక్రమని, నేతాజీ విగ్రహం 75 సంవత్సరాల చరిత్ర గల నేతాజీ విగ్రహం ఉండడం మన అదృష్టమని మరి అటువంటి విగ్రహానికి చుట్టుపక్కల చెత్తాచెదారాలు ఉండడం, దండ వేయడానికి కనీస మెట్లు లేవని, జెండా ఆవిష్కరించడానికి గద్దె కూడా లేదని దయచేసి ప్రభుత్వం చొరవ తీసుకొని ఏర్పాటు చేయగలరని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, కోశాధికారి మైసరోహిత్, ఉప కార్యదర్శి గంగాధర్, కన్వీనర్ లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ వోబ్బిలి శెట్టి రామకృష్ణ, శోభన్ బాబు, జంగాల వెంకటేష్, చిట్టి మల్ల రఘు, శ్రీనివాస్, విశ్రాంత సైనికులు సత్యనారాయణ, నరసింహారావు పాల్గొన్నారు.

# గ్రంధాలయం ఉన్నా సౌకర్యాలు సున్నా





**గొల్లచర్ల గ్రామ గ్రంధాలయాన్ని పట్టించుకోని**

**అధికారులు,ప్రజా ప్రతినిధులు**

**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్**

**జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు**

డోర్నకల్ అక్టోబర్ 21: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలోని గ్రంథాలయాన్ని ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నాయకులు జ్యోతిబసు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిర్మించినటువంటి గ్రంధాలయాన్ని సంవత్సరంన్నర దాటిన ఇప్పటివరకు పునః ప్రారంభించలేదని కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదని కనీసం ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మరియు అధికారులు స్పందించితక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాల నుంచి వచ్చే ఉద్యోగ నోటిఫికేషన్స్ గ్రామంలోని అనేక యువతీ,యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారని కావున వారికి, విద్యార్థులకు గ్రామంలోని ప్రజలకు ఉపయోగపడేలా గ్రంథాలయం ఉండాలనిడిమాండ్ చేశారు.గ్రంథాలయానికి సంబంధించిన పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులతో చర్చించి విడుదల చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరిచంద్,వివేక్,అవిరాజ్, నరేష్,సురేష్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి



వరంగల్ క్రైమ్ అక్టోబర్ 21 సూర్య న్యూస్మామునూరు పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులను తోపాటు పెండింగ్ ఫైల్స్, పలు దర్యాప్తులో ఉన్న కేసు వివరాలను పోలీస్ కమిషనర్ ఇన్స్పెక్టర్ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్లపై పోలీస్ కమిషనర్ సూచనలు చేశారు

## అవసరాలను తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తాం

**- విద్య హెర్ప్స్ దాతృత్వం**

**- పాఠశాలకు సభావేదిక ఏర్పాటు**

**- కంప్యూటర్లు,సౌండ్ సిస్టమ్ అందజేత**



మరిపెడ,అక్టోబర్ 21,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడలోని విద్య హెర్ప్స్ సంస్థవారు దాతృత్వం చాటుకున్నారు. మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు విద్య హెర్ప్స్ సంస్థ వారు మూడు లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల సభావేదిక ను నిర్మాణం చేపట్టిచ్చారు.సోమవారం లక్ష రూపాయల విలువ గల కంప్యూటర్లు,సౌండ్ సిస్టమ్ సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు అనంతరావు సంస్థ జనరల్ మేనేజర్ రాజేష్,డిప్యూటీ మేనేజర్ శివ కేమిశెట్టి, అకౌంటెంట్ వసంత్,కంపెనీ ప్రతినిధి శ్రావణ్ లు అందించారు.ఈ సంధర్భంగా విద్య హెర్ప్స్ జనరల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ విద్య హెర్ప్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్యామ్ ప్రసాద్ దాతృత్వంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలన్నవారి ఆకాంక్ష మేరకు సభావేదికను నిర్మించి ఇచ్చామని,బాలికల అవసరాలకు తగినట్లుగా ఆధునిక మరుగుదొడ్లను త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని, విద్య హెర్ప్స్ వారు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం సంతోషదాయకమని, పాఠశాలకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తున్నందుకు గాను వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీ రాంమోహన్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించేది ఎర్ర జెండా మాత్రమే

**-సిపిఎం జిల్లాకార్యదర్శి గుణగంటిరాజన్న**

**-సిపిఎం గ్రామ కార్యదర్శిగాతోటయాకన్న ఎన్నిక**



నెల్లికుదురుఅక్టోబర్ 21 మేజర్ న్యూస్(సూర్య) ప్రజా సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించేది ఎర్రజెండా మాత్రమేననిసిపిఎం జిల్లా కార్యదర్శికార్యవర్గ సభ్యులు గుణగంటి రాజన్న అన్నారు.సోమవారం మండలకేంద్రంలో తోట యాకన్నా ఆధ్వర్యంలోగ్రామ శాఖ మహాసభను,నిర్వహించి అనంతరంగ్రామ శాఖకార్యదర్శిగా తోట యాకన్ననుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజన్న పాల్గొనిమాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజల్నిమరోసారి మోసం చేయడానికికుట్రలు పన్నుతున్నాయని అన్నారు.రైతులకు రావలసిన రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చిరైతులకు డబ్బు అందివ్వడంలో వైఫల్యం చెందారనిఅన్నారు.ఇచ్చినహామీలనువెంటనేనెరవేర్చాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోసిపిఎంమండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు,మండల నాయకులు ఈసంపల్లి సైదులు,బాబు గౌడ్,నలమాసఏకాంతం,గణపురం ఎల్లయ్య,నరసయ్య,అరుణ్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిపి మరియు షుగర్ మందులను సమయానికి అందజేయాలి





## సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్(సూర్య): సోమవారం మార్నేని కాలనీ పాత కలెక్టరేట్ మరియు ఆమ్ ఇందిరానగర్ సెంటర్ ను పరిశీలించి నా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమయానికి బిపి మరియు షుగర్ మందులను అందజేయాలని కోరినారు వారు ఇంటి నుండి రాలేని పెద్ద వయస్సు ఉన్నవారికి ఇంటివద్ద అందజేయాలని కోరినారు అలాగే ప్రతి ఒక్కరిని పరీక్షించి బీపీ మరియు షుగర్ మందులను అందజేయాలని తెలిపినారు అలాగే డ్రైడేను పరిశీలించి తిమోపాస్ చల్లించడం బ్లీచింగ్ వేయించడం జరిగినది అలాగే మున్సిపల్ సిబ్బంది సహకారంతో డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపినారు అలాగే మందులను పరిశీలించి అన్ని ఉన్నాయా అని తెలుసుకొని లేకుంటే డ్రగ్ స్టోర్ నుండి తెప్పించుకోవాలని కోరినారు అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఈ సీజన్లో వచ్చే వ్యాధులను అరికట్టాలని కోరినారు.

ఈ కార్యక్రమంలో ఆశాలు మంగమ్మ మాధవి మమత విజయ కళావతి విజయ మహేశ్వరి మరియు ప్రజలు పాల్గొన్నారు

# రెండేళ్లయిన రోడ్డు పొయ్యలే





**- ఎన్నికల ప్రచారం కోసం తాత్కాలికంగా కంకర పోసింద్రు**

**- నాలుగు పంచాయతీలకు ఇదే దారి ఆదేరువు**

**- వరుస ప్రమాదాలకు కేంద్రంగా గురుమెళ్ళ రోడ్డు**

**-పట్టించుకోని పాలకులు**

**- ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు మారడం లేదన్న గ్రామస్తులు**

బయ్యారం అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన బయ్యారం మండల ప్రాంతంలోని చేస్తున్న ఆదివాసి గిరిజన ప్రజలకు సరైన రోడ్ల సౌకర్యం లేక ఎన్నో ఏండ్ల నుంచి ఇబ్బంది పడుతున్నారు వారిని ఆకర్షించేందుకు గత శాసనసభలే ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో బయ్యారం మండల పరిధిలోని చోక్ల తండా నుంచి గురుమేల్లకు బీటీ రోడ్డు శాంక్షన్ చేశారు. కానీ అది కంకరకే పరిమితం అయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు కేవలం ప్రజలను ప్రజల ఓట్లను ఆకర్షించేందుకే రోడ్లు పోస్తున్నట్టు కలరింగ్ ఇచ్చి ప్రజలను తీవ్రంగా మోసం చేస్తున్నారని బాలాజీ పేట గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కంకర పోసి రెండు సంవత్సరాలు అయినా ఏ ఒక్క అధికారి, ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కానీ ఈ రోడ్డును సందర్శించి పూర్తిస్థాయిలో పనులను చేపట్టకపోవడం గమనించాల్సిన విషయమని వారన్నారు. చోక్ల తండా నుండి గురుమళ్ళే పంచాయతీ వరకు కలుపుకొని 4 పంచాయతీలకు ఇదే ప్రధాన రహదారిగా ఉంది. నిత్యం ప్రజలు ఏదో ఒక పనిమీద ఈ రోడ్డుమీద ప్రయాణం చేయాల్సి ఉంటుంది, విద్యార్థులు తమ పాఠశాలకు రైతులు తమ పొలాలకు ప్రజలు వివిధ అవసరాల కోసం మండల కేంద్రానికి పోవడానికి ఈ నాలుగు పంచాయతీలకు ఇదే ప్రధాన రహదారిగా ఉండటం వల్ల ప్రజలు ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతు కంకర రోడ్డు మీద ప్రయాణం చేయక నరకయాతన అనుభవిస్తున్నారు. ఇదిలా ఉంటే పోసిన కంకర మొత్తం వర్షాలకు పైకి లేచి నడవడానికి కూడా తీవ్ర ఇబ్బందికరంగా మారిందని కొన్ని సందర్భాలలో పలు ప్రమాదాలు జరిగి మరణాలు కూడా సంభవించాయని, భవిష్యత్తులో కూడా మరెన్నో ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉందని వారన్నారు. ఈ రోడ్డుని త్వరత గతిన పూర్తి చేయకపోతే మరి ఇంకెన్నో ప్రమాదాల గురికావాల్సి వచ్చి చాలా ప్రాణాలను కోల్పోతామేమో అనే భయాందోళనలో గ్రామస్తులు బిక్కుబిక్కుమంటున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రెండేళ్ల క్రితం పోసిన ఈ కంకరను పూర్తిస్థాయిలో పనులు చేపట్టి ప్రజలకు నాణ్యమైన రోడ్డున అందించాలని వారి డిమాండ్ చేశారు. లేని పక్షంలో, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వారి ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉందని,తమ ఓటును ఎలా వినియోగించుకోవాలో మాకు తెలుసని అలాంటి సందర్భాలు రాకుండా ప్రభుత్వాలు అధికారులు ఈ రోడ్డుపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లపనులను పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**ఈ నెల 23న నామినేషన్ల స్వీకరణ, 28న ఎన్నికలు**

**ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్**



తొర్రూర్ అక్టోబర్21 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ డివిజన్ కేంద్రం లో ఉన్న వ్యాపార, వాణిజ్య వర్గాల సంస్థ ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ ను సోమవారం విడుదల చేశారు.ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ వెల్లడించారు.ఈ నెల 28న జరుగనున్న ఎన్నికల 23వ పాలకవర్గం కు వివిధ పదవులకు పోటీలో పాల్గొనే వారు సంఘం కార్యాలయం లో 23వ తేదీ బుధవారం ఉదయం 10.గం ల నుండి సాయంత్రం 4.గం. ల వరకు అందజేయాలని,తదుపరి 6 గం. లకు వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.25 శుక్రవారం రోజున సాయంత్రం 4గం. వరకు ఉపసంహారణ, తదుపరి 6గం. లకు తుది జాబితా తెలుపుతామని,28 వ తేదీ సోమవారం రోజున ఉదయం 7గం. ల నుండి మధ్యాహ్నం 1గం. వరకు నిర్వహించిఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 3గం. ల కు జరుగుతుందని, తరువాత ఫలితాలు వెళ్ళడిస్తామమ న్నారు. ఇతర వివరాలు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.ఎన్నికల నిర్వహణ కమిటీ భాధ్యులుగా ఏ. మోహన్ రెడ్డి. ఎం. వెంకటేశ్వర రావు,వి నాగేశ్వర్ రావు,జి.నాగేశ్వర్ రావు, ప్రసాద్,డి. ఆర్. నర్సయ్య,బి. అనిల్.కుమార్ బి. శ్రీనివాస్,జి. నర్సయ్య,ఎం. ఉమా,ఎస్. సోమేశ్వర్,టి. శ్రీనివాస్, వి. అనిల్ కుమార్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్నికల నిర్వహణ కమిటీ భాధ్యులు పాల్గొన్నారు.

## నగరంలో వ్యాపారంగా వైద్యం

**విరివిగా కమిషన్ల దందా పట్టించుకోని అధికారులు**

**డీవైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్**




హన్మకొండ టౌన్, అక్టోబర్ 21 , మేజర్ న్యూస్, నగరంలో వైద్యం వ్యాపారంగా కొనసాగుతున్న అధికారులు పట్టిచుకోవడం లేదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. సోమవారం 49వ డివిజన్, ప్రగతినగర్ లో ఆయన మాట్లాడుతూ నగరంలో పలువురు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం వైద్యాన్ని వ్యాపారంగా మార్చుకొని రోగులను దోచుకుంటున్నారని తెలిపారు. వైద్య వ్యాపారం కోసం ప్రత్యేకంగా పిఆర్వో లను ఏర్పాటు చేసుకొని రోగులను తీసుకువచ్చే ఆర్ఎంపి, పీఎంపిలకు 25 నుంచి 35 శాతం కమిషన్ ఇస్తూ దందా చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా డయాగ్నోస్టిక్ సెంటర్లో ఎంఆర్ఐ స్కానింగ్ ల పేర 50 శాతం కమిషన్లు ఇస్తూ రోగులను దోపిడీ చేస్తున్నారని చెప్పారు. జ్వరం వచ్చి హాస్పిటల్ వెళ్తే అవసరం లేకున్నా రక్త పరీక్షలు, స్కానింగ్ తీయిస్తున్నారని అన్నారు. నగరంలో వైద్యం ఒక వ్యాపారంగా సాగుతున్న అధికారులు పట్టిచుకోవడం లేదని తెలిపారు. డిఎంహెచ్ వో వెంటనే స్పందించి ప్రవేట్ హాస్పిటల్లో జరుగుతున్న కమిషన్ దందా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేని యెడల రానున్న రోజుల్లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయన్నీ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శివరాత్రి కర్నకర్, రచపుడి యువన్, అరవింద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి అయోడైజ్డ్ ఉప్పు నే మేలు




**- డా.గుగులోత్ రవి నాయక్**

మరిపెడ,అక్టోబర్ 21,మేజర్ న్యూస్(సూర్య): పేదల ఆరోగ్యానికి అయోడైజ్డ్ ఉప్పు నే మేలు అని ప్రభుత్వ వైద్యాధికారి డా.గుగులోత్ రవి నాయక్ అన్నారు.ప్రపంచ అయోడిన్ లోప రుగ్మాతల నివారణ దినోత్సవ 2024 సందర్భంగా సోమవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవిఆధ్వర్యంలో అయోడైజ్డ్ ఉప్పు నే వాడాలని అదికూడా ప్రతి రోజు 5 గ్రాములకే పరిమితం చెయ్యాలన్నారు..ప్రపంచం మొత్తం జనాభా లో 30% మంది అయోడిన్ లోపం మరియు దాని వలన వచ్చే సమస్య లతో బాధ పడుతున్నారు.జీవ క్రియ లకు అవసరమైన సూక్ష్మ మూలకలలో అయోడిన్ ముఖ్యమైనది.ఇది మన గొంతు భాగంలో ఉన్న థైరాయిడ్ గ్రంధి ఉపయోగించుకొని థైరాక్సిన్ హార్మోన్ లు చేస్తుంది.అయోడిన్ మూలక ఆధారమైన జీవక్రియలు గర్భస్థ శిశువు కు గర్భిణీ స్త్రీ లకు,పాలిచ్చే తల్లుల కు,చిన్న పిల్లల ఎదుగుదలకు చాలా అవసరం.పుట్టిన పిల్లలు అయోడిన్ లోపం వలన వయస్సు పెరిగే కొద్దీ చురుకుధనం లేకపోవడం,పెరుగుదల లోపం,జ్ఞాపకశక్తి తగ్గి చదువులో వయసు కు తగ్గ ప్రతిభ చూపించలేకపోవటం కనబడుతుందన్నారు.తద్వారా సామాజిక,ఆర్ధిక పురోభివృద్ధి పై ప్రభావం చూపిస్తుంది.కాబట్టి అయోడైజ్డ్ ఉప్పు వాడడం వల్ల గర్భస్రవం,మృత శిశు జననం,జనన లోపాలు, అసంపూర్ణ పిండ మెదడు అభివృద్ధి,తక్కువ మానసిక,శారీరక పెరుగుదల,గాయిటర్, తక్కువ ప్రజ్ఞ స్థాయి,తక్కువ అభ్యసన సామర్థ్యలు నివారించవచ్చని డాక్టర్ రవి తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్,లక్ష్మికుమారి,ఏఎన్ఎంలు సరళ,శ్రీదేవి, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారు.. ద్విచక్ర వాహనం ఢీ

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 21, మేజర్ న్యూస్(సూర్య): కారు డ్రైవర్ అతివేగమే ఇద్దరు విద్యార్థుల మృతికి కారకులయ్యారా... రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ మండలంలో ని కంబాలపల్లి.. జామండ్లపల్లి గ్రామాల సమీపంలో ఉన్న అటవీ శాఖ పార్కు వద్ద సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గూడూరు మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన నీల అరుణ్ కుమార్ 17 (సం) తన స్నేహితుడైన సంగం మణికంఠ 18 (సం) ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనం ద్వారా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వస్తున్న క్రమంలో మహబూబాబాద్ నుంచి గూడూరు మండలానికి వెళ్తున్న అతి వేగంతో వెళ్తున్న కారు ఢీకొనగా వెంటనే ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. ఇందులో నీల అరుణ్ కుమార్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. కారు డ్రైవర్ అతి వేగంగా రావడం వల్లనే ఇద్దరు చిన్నారులు ఆ ప్రమాదానికి మృతి చెందాలని అన్నారు....

**ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం**
**మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక**

కంబాలపల్లి.. జామలపల్లి గ్రామాల మధ్య మహబూబాబాద్ నుంచి గూడూరు వెళ్లే జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు...

# మొదటి ప్రాధాన్యత ఓటు తో శ్రీపాల్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

కేసముద్రం,అక్టోబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పింగిలి శ్రీ పాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పీఆర్టీయు టీఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్,కల్వల ఉన్నత పాఠశాల,మోడల్ స్కూల్, కేజీబీవీలను సందర్శించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఓట్లు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్సీగా గెలిచిన వ్యక్తి గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారని అన్నారు.



గతంలో ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా శ్రీపాల్ రెడ్డి పేరు తెలుపుతూ టిఆర్ఎస్ ప్రభుత్వము పీఆర్ సీ ప్రకటిస్తూ అనేక జీవోలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు గోపాల శ్రీధర్, బీరం జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

# వనగండ్ల ఉమేష్ అదృశ్యం

### కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.



నెల్లికుదురు అక్టోబర్ 21 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందినవడగండ్ల ఉమేష్(25) అదృశ్యమైనట్లు అతనిఅన్నవ నగండ్లనవీన్ సోమవారం నెల్లికుదురు పోలీస్టేషన్లోఫిర్యాదు చేయడంతో ఎస్సై రమేష్ బాబు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూఉమేష్ అనే వ్యక్తి కూలి పనికోసం అక్టోబర్ 17 వ తారీకు ఉదయం ఏడు గంటల సమయంలోవరంగల్ కి వెళ్తున్నట్లుచెప్పి వెళ్లాడని ఇంటికి తిరిగి రాకపోవడంతోఎక్కడ వెతికిన ఆచూకీ దొరకలేదనివారు ఇచ్చిన వివరాల మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తిఉమేష్ ఎవరికైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

## పది రూపాయల నాణెంపై అపోహలు నమ్మొద్దు

### కొత్త గూడ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్



కొత్తగూడ అక్టోబర్ 21 (మేజర్ న్యూస్ (సూర్య) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించినటువంటి ప్రతి నాణెం చెల్లుతుందని పది రూపాయల నాణెం చెల్లదనే అపోహలు,ప్రజలు నమ్మొద్దని మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క షాపుయజమానులు రూ "10 నాణెం తీసుకోవాలని ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని వాటిని చలామణి చేయాల్సిందిగా షాపులకు వెళ్లి, షాపు యజమానులకు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్, సబ్ స్టాప్ బానోత్ రమేష్ అవగాహన కల్పించినారు.

## పోలీసుల అమరవీరుల దినోత్సవం

### కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన పోలీస్ లు

### ర్యాలీలో పాల్గొన్న సి ఐ కె.జగదీష్



తొర్రూర్ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ పట్టణంలోపోలీస్ ల అమరవీరుల దినోత్సవం సందర్భంగా సి ఐ కె జగదీశ్ ఆధ్వర్యంలో పట్టణం లో ఆర్ %ు% బి గెస్ట్ హౌస్ ముందర అమర వీరుల స్తూపం దగ్గర అమర వీరుల ను స్మరించుకుంటూ కొవ్వొత్తుల వెలిగించి తొర్రూర్ పట్టణం లోని కూరగాయల మార్కెట్ నుండి బస్టాండ్ వరకు బస్టాండ్ నుండి అమర వీరుల స్థూపం వరకు తొర్రూర్ పట్టణ ప్రజల తో భారీ ర్యాలీ నిర్వయించారు. ర్యాలీ లో సి ఐ జగదీశ్ తో పాటు ఎస్ ఐ జి.ఉపేందర్ రాంజీనాయక్ లు పోలీస్ సిబ్బంది మరియు పట్టణ ప్రజా సంఘాల నాయకులు యువకులు జర్నలిస్తులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి







### భగత్ సింగ్ జయంతి సందర్భంగా

### ఘనంగా రక్తదానం శిబిరం

### డీవైఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్

హన్మకొండ, అక్టోబర్ 21 , మేజర్ న్యూస్, భగత్ సింగ్ స్పూర్తితో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చు కోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. శనివారం భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా డీవైఎఫ్ఐ హన్మకొండ సౌత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కాకాజీ కాలనీలోని జీవన్ బ్లేడ్ బ్యాంక్ లో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భగత్ సింగ్ పేరు వినగానే బ్రిటిష్ పాలనపై తిరుగుబాటు చేసిన పౌరుషం గుర్తుకు వస్తుందన్నారు. చావును ధిక్కరించి దేశం కోసం ఉరికొయ్యకు వేలాడిన వీరుడి ప్రాణత్యాగం మదిలో మెదులుతుందని, దేశభక్తి కి సిసలైన ప్రతిరూపం, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఎత్తుకొని జాతీయోద్యమన్నీ ఉర్రుతాలదించిన వీరుడు అని అన్నారు. ఐతే తన జీవితాన్ని పణంగా పెట్టి పోరాడిన భగత్ సింగ్ కన్నా కలలు ఈ దేశంలో ఇంకా నెరవేరలేదు అన్నారు. నేటి పాలకులు భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. నేడు దేశంలో పాలకులు మనుషులను మతాల పేరిట విడగొట్టి, విభజన రాజకీయాలు చేస్తున్నారని, ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచి మెదళ్లను విషపు భావాలతో కలుషితం చేస్తూ, ఉన్మాదులుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ స్పూర్తితో ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రశ్నించే చైతన్యాన్ని అలవర్చుకోవడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళ్ళు అన్నారు. కార్యక్రమంలో శివరాత్రి కరుణాకర్, సతీష్, డీవైఎఫ్ఐ మాజీ నాయకులు ఎన్నాం వేకటేశ్వర్లు, పల్లకొండ శ్రీకాంత్, రంజిత్, రాధిక, ఉమా, మురళి, ప్రశాంత్, అరవింద్, శ్రావణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి





### జిడబ్ల్యూఎంసీ కమీషనర్ అశ్విని

### తానాజీ వాకడే

వరంగల్ ప్రతినిధి అక్టోబర్21 మేజర్ న్యూస్(సూర్య)ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్10, హెల్త్, సానిటేషన్07, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)08,టౌన్ ప్లానింగ్47, మంచినీటి సరఫరా 04, హార్టికల్చర్02 లతో కలిపి ప్రజావాణి కి వచ్చిన మొత్తం ఫిర్యాదుల సంఖ్య 78 అని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటివరకు నిర్వహించిన అన్ని విభాగాల ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్ లపై సమీక్షించి ఆయా శాఖలు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి,ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి,హెచ్ ఓ రమేష్,డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సి పి రవీంద్ర మ,డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి,ప్రసన్న రాణి ,ఎం హెచ్ ఓ డా.రాజేష్,టి ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రజలకోసంప్రాణాలర్పించినపోలీసుఅమరవీరులకు జోహార్లు-ఎస్సై రమేష్ బాబు

### అమరవీరుల సంస్కరణ దినోత్సవం లో కొవ్వొత్తుల ర్యాలీ



నెల్లికుదురుఅక్టోబర్ 21 మేజర్ న్యూస్(సూర్య) విధి నిర్వహణలోసమాజ శ్రేయస్య లక్ష్యంగాప్రజల కోసం ప్రాణాలర్పించినపోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవంలో ఎస్సైరమేష్ బాబు జిల్లా కేంద్రంలోనిఅమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి,నివాళులర్పించిమండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోఅమరవీరులత్యాగాలనుస్మరిస్తూకొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూప్రజల శాంతిభద్రతలకుఎలాంటి లోటు వాటిల్లకుండానిజాయితీగా డ్యూటీ చేస్తూ అమరులైనపోలీసులకుప్రతి ఒక్కరు సెల్యూట్ చేయాలని అన్నారు.ఈ ర్యాలీలోపోలీసు సిబ్బంది,మాజీవైస్ ఎంపీపీవెంకటేష్, ఉపాధ్యక్షులుబాలాజీ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగ సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్**

పరకాల, అక్టోబర్ 21, మేజర్ న్యూస్, విద్యారంగ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరకాల లో తెలంగాణ రాష్ట్రంలో 8 వేల కోట్లకు పై పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు, రీఎంబర్స్మెంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 నుండి ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ విడుదల కాక పెండింగ్ లో ఉండడంతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువు కుంటున్నటు వంటి పేద విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తమ కోర్సులు పూర్తి చేసుకున్న తర్వాత సర్టిఫికెట్లు తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షు డు మడికొండ ప్రశాంత్ మండల నాయకుడు హేమంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ , పట్టణ కార్యదర్శి సాయి తేజ, వరుణ్ వినయ్, అరుణ్, శాంతి కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు

# బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో మంత్రి సురేఖ



వరంగల్ ప్రతినిధి అక్టోబర్21 మేజర్ న్యూస్(సూర్య) వరంగల్ జిల్లా సాకరాసికుంటలో నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. బొడ్రాయి ప్రతిష్టాపన కు ముఖ్య అతిథి గా వచ్చిన కొండా సురేఖ ను కమిటి సభ్యులు శాలువ తో సన్మానించారు. అనంతరం వేదపండితుల తో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా గ్రామప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కమిటి ఏర్పాట్లను చక్కగా చేశారని మంత్రి అభినందించారు. అమ్మవారి దయ గ్రామ ప్రజలందరి పై ఉండాలనీ,అందరు సుఖసంతోషాలతో జీవించాలని గ్రామ దేవతను కోరుకున్నారు. బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు మంత్రి తో కలిసి పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి**

హనుమకొండ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య:అర్హులైన పేదలకు ఇండ్ల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. నగరం లోని రెండవ డివిజన్ భగత్ సింగ్ నగర్, నాలుగవ డివిజన్ పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని జ్యోతిబస్ నగర్ ఫేస్ 1 ఫేస్ 2 నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డిలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సుమారు వంద మందితో ధర్నా నిర్వహించారు. మీడియాతో వారు మాట్లాడుతూ ..కోమలకుంట చెరువు కింద కొన్ని ఎకరాల భూమి సాగు జరిగేది. ఎస్సారెస్పీ కాలువ రావడంతో కాలువకుపోగా మిగిలిన భూమిని ప్రభుత్వం డిస్మాండల్ చేసిందని తెలియజేశారు. కాగా గత 18 సంవత్సరాల క్రితం నుండి ఇల్లు లేని నిరుపేదలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వీరకి కరెంటు మీటర్లు, ఇంటి నెంబర్లతో మున్సిపాలిటీకి టాక్స్ చెల్లిస్తున్నారని అన్నారు. ఈ కాలనీలో నివసించే అర్హులైన పేదలందరూ గత ప్రభుత్వంలో 58 జీవో ప్రకారం ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకోగా సర్వే కూడా పూర్తయిందని తెలియజేశారు. అయినా పట్టాలు ఇవ్వకుండా వీరిని గత ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రవేశం పెట్టగా సొంత స్థలం ఉంటేనే ఈ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం ఇచ్చిన గైడ్లైన్స్ ని సవరణ చేస్తూ గత ప్రభుత్వం చేసినటువంటి సర్వేలను పరిశీలించి ఇక్కడి పేదలందరికీ పట్టాలిచ్చి ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు.

**ఇందిరమ్మ కమిటీలు కావు అవి కాంగ్రెస్ కమిటీలు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇస్తామని దానికోసం గైడ్లైన్స్ జీవో నెంబర్ 7 ను ప్రకటించింది. దీని ప్రకారం చైర్మన్ గా కార్పొరేటర్ సభ్యులుగా ఒకరు బీసీ, ఒకరు ఎస్సీ లేదా ఎస్టీ, ఒకరు ఇతరులు కన్వీనర్ గా వార్డు అధికారిని పెట్టాలని నిబంధన ఉన్న కాంగ్రెస్ పార్టీ చెందిన కార్యకర్తలతోనే ఇందిరమ్మ కమిటీలు వేస్తున్నారు, దీనితో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండదనేది అర్థమవుతుంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కాకుండా అందరితో కలిపి కమిటీ వేయాలని చక్రపాణి వాసుదేవ రెడ్డి లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్ నాయకులు మంద మల్లేశం, ఇంజపెల్లి రాజు ,బొట్ల కుమారస్వామి ,భాస్కర్, ఒంటెల పాపయ్య ,మద్దెల సురేందర్, అభిరామ్ రాజ్, రవి, నవీన్ ,స్వప్న ,రజిత, విజయ ,యమునా ,అనిత, అమృత ,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మైమ్ ప్రదర్శనలో విద్యార్థిని సంజన ప్రతిభ



పరకాల రూరల్ అక్టోబర్ 21 మేజర్ న్యూస్:నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన తిప్పర్తి నరేందర్ రెడ్డి బిరేణుక ల కుమార్తె సంజన రాష్ట్ర స్థాయి మైమ్ పోటీలకు ఎంపికైంది. చిన్న తనం నుంచే కళలపట్ల అభిరుచి కలిగిన సంజన కొడకండ్ల మండలంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ నిర్వహించే కళా మహోత్సవ్ పోటీలో భాగంగా సంజన జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా సంజనను తల్లిదండ్రులు ,గ్రామస్తులు పలువురు అభినందించారు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో ప్రథమంగా నిలవాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన జాతీయ విద్యా విధానం తెలంగాణలో అమలు చేయొద్దు

**కాషాయకరణ, ప్రైవేటీకరణ కోసమే**

**ఈ నూతన విద్యా విధానం**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన**

**కార్యదర్శి భాషబోయిన సంతోష్**



హన్మకొండ అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య:నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపుతో భాగంగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషబోయిన సంతోష్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య కు వినతి పత్రం అందజేశారు. రాజ్యాంగానికి, ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ని తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరం చేసే కుట్ర ఎన్ఈపీ ద్వారా జరుగుతుందని,రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నరని ఆరోపించారు. ఎన్ఈపీ ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దని తెలిపారు . ప్రైవేటు, విదేశీ విశ్వవిద్యాలయాల అనుమతితో ప్రభుత్వ యూనివర్సిటీలకు ప్రమాదం పొంచి ఉందని విద్య కాషాయకరణ విద్య కార్పొరేటీకరణ కోసమే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చారని దీనివల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్ పాల్గొన్నారు.

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి





- ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలి
- రామప్పకు యూనోస్కో గుర్తింపు రావడంలో ప్రొఫెసర్ పాండు రంగారావు కృషి మరువలేనిది
- వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క




వెంకటాపూర్ (రామప్ప) అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని,ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలని పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పలో మూడవ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ 2024 ట్రైనింగ్ ప్రోగ్రాం,యువ టూరిజం క్లబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2024 గత 7 రోజులుగా నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 - వర్కింగ్ ఆన్ ది ఫ్యూచర్' అనే థీమ్‌తో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 ను 15 అక్టోబర్ 2024 నుండి 26 అక్టోబర్ 2024 వరకు నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయడం ఒక ప్రత్యేకమైన అనుభవమని అన్నారు. వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ లో మాతో చేరండి అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమం కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ నిర్వహిస్తుందని 40 మంది వాలంటీర్స్ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యువ టూరిజం క్లబ్స్ తెలంగాణ స్టేట్ లోని వివిధ కాలేజీల నుండి 40 మంది స్టూడెంట్స్ మొత్తంగా 80 మంది వాలంటీర్స్ పాల్గొనడం జరుతుందని తెలిపారు. చరిత్ర సంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకం కాకతీయుల చరిత్ర కాకతీయుల కన్స్ట్రక్షన్ టెక్నాలజీ ఇతర అంశాలపై లెక్చర్స్,ఫీల్డ్ ట్రిప్స్ ఉంటాయని,తెలంగాణ పర్యాటక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రైనింగ్ అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైనదని,ట్రైనింగ్ లో దేశంలోని వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్ ద్వారా వివిధ సబ్జెక్టుల మీద క్లాసు నిర్వహించడం జరుగుతూ ఫీల్డ్ ట్రిప్ లో కూడా చరిత్ర సంస్కృతి సంప్రదాయాలు టెక్నాలజీ గురించి ఫీల్డ్ ట్రిప్ లో వివరించడం జరుగుతుందని ఇది ఒక మంచి ఎంటర్ టైన్మెంట్ గా వాలంటీర్స్ కు ఉపయోగపడుతుందని అన్నారు.స్టూడెంట్స్ ఏ సబ్జెక్టులు చదివినా కూడా చరిత్ర అనేది కంపల్సరీ,ఏ సబ్జెక్టు వారికైనా అవసరం ఉంటుందనీ తెలుసుకోవడం చాలా ముఖ్యమైన దిగా భావించాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,టూరిజం ఆఫీసర్ సూర్య కిరణ్ ,యోగ టీచర్ యోగి రాంబాబు,రామప్ప దేవాలయ టూరిస్ట్ గైడ్స్ విజయ్,వెంకటేష్,కేంద్ర పురావస్తు శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది శ్రావణ్,రంజిత్, దేశంలోని నలుమూల నుండి వచ్చిన వాలంటీర్స్ హైదరాబాద్ సిటీ కాలేజ్ స్టూడెంట్స్ వరంగల్ పింగిలి మహిళా కాలేజీ స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ స్టూడెంట్స్,టూరిజం స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీ జియాలజీ స్టూడెంట్స్,ములుగు డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్, తమిళనాడు నుండి ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్,హైదరాబాద్ జెఎన్టీయు ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ జడ్పీ హైస్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క





వెంకటాపూర్ (రామప్ప) అక్టోబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క కంప్యూటర్ ల్యాబ్, (సిఎస్ఆర్ నిధులు,మౌరి టెక్ ఐటి సంస్థ సౌజన్యం) 10 కంప్యూటర్లతో జిల్లా కలెక్టర్ దివాకరతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన ఐటీ టెక్నాలజీ గురించి తెలుసుకునేలా కంప్యూటర్ విద్యను అభ్యసించాలని అందుకోసం ముందుకు వచ్చిన సంస్థలను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో సైతం విద్యార్థులు కంప్యూటర్ విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, మౌరిటేక్ ఐటీ సంస్థ ప్రతినిధులు,స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.